## ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం



ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, నవంబర్ 17: ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8 వార్డుల్లో ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అహర్నిశలు కష్టపడి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు వివరించారు. ప్రతి వార్డులో అభివృద్ధి జరిగిందని, తొమిదిన్నరేండ్లలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కందుల అరుణ, పార్టీ నాయకులు బీఆర్ వీరస్వామి, కందుల మధు, విలియం, సోమేశ్, చంటి, మధు, దాసరి మల్లయ్య, బాల, ప్రేమ్, మాతంగి అనిల్, చిట్టిబాబు, ప్రమోద్, గాజుల మల్లయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

### సబ్బండ వర్గాల శ్రేయస్సే బీఆర్ఎస్ ధ్యేయం

సబ్బండ వర్గాల శ్రేయస్సే సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ ధ్యేయమని ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్ అన్నారు. శుక్రవారం తెల్లబండ తండా జీపీ పరిధి ఎర్రకుంట తండాలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత గణనీయంగా అభివృద్ధి జరిగిందని, తండాలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. గ్రామాల రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో ఆహ్లాదం పంచుతున్నాయని, కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ గుగులోత్ శ్రీను, ఉప సర్పంచ్ రఘు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఎర్రకుంట తండాలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బాలూనాయక్

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- అభివృద్ధి, పథకాలను వివరిస్తూ.. కరపత్రాలు అందజేస్తూ ప్రచారం
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ఓటు అభ్యర్థన
- కారు గుర్తుకు ఓటు వేసి 'రెడ్యా'ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం



మరిపెడ: మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న సాహెదా బేగం, నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 17: బీఆర్ఎస్ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోరుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జగ్గు తండా, అమీర్యతండాల్లో ఎమ్మెల్యే కోడలు నిత్యమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ సతీమణి మంజుల, మరిపెడ ఎంపీపీ అరుణా రాంబాబు, జడ్పీటీసీ శారదా రవీందర్, మాజీ ఎంపీపీ తాళ్లపెల్లి రాణి, పార్టీ జిల్లా నాయకుడు టేకుల యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కొమ్ములవంచలో 100 మంది కార్యకర్తలతో ప్రచారం చేశారు. గోల్ బొడ్కతండాలో ఉపాధి కూలీలకు మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్, మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, డొనికన రామన్న, సోమన్న, వీరన్న, జంపయ్య, వెంకటేశ్వర్లు, శారదా వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, లక్ష్మీవంశి పాల్గొన్నారు.

**రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**

మరిపెడ: స్వరాష్ట్రంలో తొమ్మిదేళ్లలో సుభిక్షమైన పాలన అందించి, చేసిన అభివృద్ధి, పథకాలే బీఆర్ఎస్‌కే శ్రీరామ రక్ష. మళ్లీ రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే'అని జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, మైనార్టీ జాతీయ ప్రతినిధి షేక్ సాహెదా బేగం అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంతో పాటు తానంచర్ల, వీరారం, ఎల్లంపేట, తండా ధర్మారం, బాల్ని ధర్మారం గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి కృషి చేశారని, కల్యాణలక్ష్మి మొదలు సర్కారు దవాఖానల్లో ఉచిత సుఖప్రసవాలు, వడ్డీలేని రుణాలు, మహిళా సాధికారతే లక్ష్యంగా చేపట్టిన పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, మంజులా నవీన్, పానుగోత్ సూజాతా వెంకన్న, సయ్యద్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో ఊరూరా ప్రచారం**

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల, దాట్ల, దంతాలపల్లి, తూర్పుతండా, గున్నెపల్లి, రేపోణి, రామానుజపురం గ్రామాల్లో శుక్రవారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరపత్రాలను అందజేశారు. ప్రచారంలో జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమ, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, రైతుబంధు సమతి కోర్డినేటర్ వీ మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మరాపు వేణు, యూత్ అధ్యక్షుడు వీరబోయిన కిశోర్‌కుమార్, మహిళ అధ్యక్షురాలు గిర్వాణి, బొడ్లాడ సర్పంచ్ సుష్మాగౌడ్, నాయకులు గౌతమ్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



నర్సింహులపేట: కొమ్ములవంచలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న మహిళా నాయకులు



దంతాలపల్లి: తూర్పుతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



నర్సింహులపేట: జగ్గుతండాలో పథకాలను వివరిస్తున్న నాయకులు

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

చిన్నగూడూరు, నవంబర్17: ఎన్నికల ప్రచారంలో భాగంగాఈ నెల 19న మండలంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ మండల నాయకుడు మూల మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పగిడిపల్లిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ రెడ్యాకు అధిక మెజార్టీ సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. సమావేశంలో వెంకన్న, మంగీలాల్, దుండి మురళి, శ్రీను, రవి, యాకన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రెడ్డి

## హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, నవంబర్ 17: అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని డోర్నకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు తెలిపారు. శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా కేంద్ర ఎన్నికల కమిషన్ కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




మాట్లాడుతున్న ఆర్‌వో నర్సింహారావు

## బదిలీపై వెళ్లిన హెచ్‌ఎంలకు సన్మానం

కురవి(సీరోలు), నవంబర్ 17: సీరోలు మండలంలోని చింతపల్లి జడ్పీహెచ్‌ఎస్ పీజీ హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్, కొత్తూరు(సీ) ఎంపీపీఎస్ ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం గుగులోత్ కిషన్‌నాయక్ ఇటీవల బదిలీపైవెళ్లారు. శుక్రవారం కాంప్లెక్స్ సమావేశంలో వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. చింతపల్లి హెచ్‌ఎం బానోత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సూధనపల్లి హెచ్‌ఎం ధరావత్ వెంకన్న, తట్టుపల్లి హెచ్‌ఎం రాగీరు నిరంజన్, అయ్యగారిపల్లి హెచ్‌ఎం యాకూబ్, ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, సురేశ్, విజయ్, తాతారావు, మాధవరావు, అస్మత్ పాషా, సంధ్యారాణి, అంజద్ పాషా, అమితాబ్ బచ్చన్, బాలాజీ, కుమారస్వామి, ఆదిరెడ్డి, అనిల్‌కుమార్, శ్రీలక్ష్మి, లలిత, ప్రశాంత్, వీరన్న, అయేషా బేగం, జయ, లత, రిచా, సరిత, శ్రీనివాస్‌రావు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



హెచ్‌ఎం లచ్చిరాంనాయక్‌ను సత్కరిస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎంలు

## బాధిత కుటుంబానికి రవిచంద్ర పరామర్శ

దంతాలపల్లి, నవంబర్ 17: మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నూకల నర్సింహారెడ్డి మృతి చెందగా, శుక్రవారం మృతదేహంపై బీఆర్ఎస్ యువ నాయకుడు డీఎస్ రవిచంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబోయిన కిశోర్‌కుమార్, నాయకులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న రవిచంద్ర

## 'రెడ్యా'తోనే నియోజకవర్గ అభివృద్ధి

మరిపెడ, నవంబర్ 17: డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే సాధ్యమని పార్టీ జిల్లా నాయకుడు పానుగోత్ రాంలాల్ అన్నారు. శుక్రవారం రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రేషన్ కార్డు ఉన్న వారికి సన్నబియ్యం, రైతుబంధు రూ.16వేలు, రూ.5లక్షల కేసీఆర్ బీమా, ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగుల పింఛన్ రూ.6016 తదితర పథకాలు అమలు చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ సుభిక్ష పాలనకు ఓటర్లు సంఘీభావం ప్రకటించాలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖల్లో తోడుంటున్న రెడ్యానాయక్‌తోనే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కుడితి మహేందర్ రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పానుగోత్ వెంకన్న, ఉప్పల నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, రేఖా వెంకటేశ్వర్లు, ఎస్‌డీ లతీఫ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పథకాలను వివరిస్తున్న రాంలాల్

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం

కురవి, నవంబర్ 17: మండల కేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులకు దాతల సహకారంతో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు నూతక్కి నర్సింహారావు, ఎంపీటీసీ చిన్నం భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం కార్తీకమాసం వరకు ఉంటుందని గురుస్వాములు బాదె నాగయ్య, గజ్జల వీరన్న తెలిపారు. అన్నదానానికి భక్తులు, ప్రజలు సహకరించాలన్నారు. 99667 65561, 97039 90090 సెల్ నంబర్లలో పూర్తి వివరాలకు సంప్రదించాలన్నారు.